## టీచర్లతోనే విద్యార్థుల బలోపేతం



**విశ్వంభర, సిద్దిపేట :** టీచర్లు బలోపేతమైతేనే పిల్లలు బలోపేతమవుతారని తద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టమవుతుందన్నారు కలెక్టర్ ఎం.మనుచౌదరి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నత, ప్రాథమిక పాఠశాల టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణితం, ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసీటీ, మెథడాలజీకి సంబంధించిన అంశాలపై అవగాహన పెంచుకుని పాఠశాలల్లో అమలు చేయాలని సూచించారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులు గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై, గణిత ఉపాధ్యాయులు లాజికల్ మాథెమాటిక్స్‌పై దృష్టిపెట్టి విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. శిక్షణానంతరం వారిలో వచ్చిన మార్పు, ఎలాంటి ప్రాక్టీస్ చేస్తున్నారనే అంశాన్ని గమనించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్" దరఖాస్తుల ఆహ్వానం

విశ్వంభర, సిద్దిపేట : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు ప్రైవేట్ విద్యార్థులకు కూడా "ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్"పథకాన్ని వర్తింపజేస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సీహెచ్ కవిత శనివారంనాడొక ప్రకటనలో తెలిపారు. "ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్" పథకం కింద telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు జీరాక్స్ పత్రాలను కలెక్టరేట్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7032297733కు ఫోన్ చేయాలని చెప్పారు.

## "బెస్ట్ అవైలబుల్" పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

**విశ్వంభర, సిద్దిపేట :** షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలలో కూడిన ఇంగ్లీషు మీడియం విద్యనందిచేందుకు "బెస్ట్ అవైలబుల్" పథకం కింద ఆసక్తి కలిగిన పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ శాఖ అధికారిణి సీహెచ్ కవిత శనివారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఉన్నత ప్రమాణాలు, పదో తరగతి ఫలితాల్లో 90% విద్యార్థుల ఉత్తీర్ణత, అందులో 50%మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆసక్తి, అర్హతలున్న ఇంగ్లీషు మీడియం పాఠశాలలు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈనెల 31 దరఖాస్తులకు చివరి తేదని, వివరాలకు 7032297733నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## మేదా చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్షిప్‌కు ఎన్నికైన భీమారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి




**విశ్వంభర, మేడిపల్లి :** జగిత్యాల జిల్లా భీమారం మండల గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పల్లికొండ పవన్ మేధా చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్షిప్‌కు ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేస్తూ.. మా పాఠశాల విద్యార్థి పల్లికొండ పవన్ ప్రతిష్టాత్మకమైన మేధా చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్షిప్కు ఎన్నిక కావడం పవన్ తన అద్భుతమైన ప్రతిభ, నిరంతర కృషి, అంకితభావంతో ఈ ఘనత సాధించాడు. అతని విజయం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం అని ఏఏపీసీ చైర్మన్ పుల్లూరి ఉమారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్నారు. పవన్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఉపాధ్యాయ బృందం పవన్ యొక్క భవిష్యత్తు విద్యా ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో భీమారం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేదునూరు గ్రామానికి 111 ఇంద్రరమ్మ ఇండ్లు మంజూరు

**విశ్వంభర, మహేశ్వరం :** కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 111 మందికి మంజూరు అయినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ గ్రామ సెక్రటరీ రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధిదారులతోటి గవర్నమెంట్ ప్లాన్ ప్రకారం ఇండ్లు కట్టుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శామంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్, ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్లు ఏ బాలయ్య. జీ సంజీవరెడ్డి, వి మంజుల, ఎన్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, మైనార్టీ అధ్యక్షులు ఎండీ పర్వేజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి బాబు, ఏ దర్శన్, ఎండీ అజారుద్దీన్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్ :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీతో కలిసి మే - 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే - 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన (14) పరీక్ష కేంద్రాల్లో (2539) మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, (1594) రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం (4133) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు (14) మంది చీఫ్ సూపరింటెండెంట్లు, (14) మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, (01) అదనపు చీఫ్ సూపరింటెండెంటు, (01) కస్టోడియన్,(1) ఫ్లయింగ్ స్క్వాడ్, (1) ను నియమించామన్నారు. నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో డీ.ఐ.ఈ.ఓ మాధార్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్, డి.ఎం.హెచ్.ఓ రవి రాథోడ్, మహబూబాబాద్ టౌన్ సి.ఐ పి.సర్వయ్య, జి.సి.జి.డి.ఓ శ్రీరాములు, తొర్రూరు మునిసిపల్ కమిషనర్ శాంతి కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, పోస్టల్ అధికారి గోపీకృష్ణ, ఆర్టీసీ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ

- **మహేశ్వరం అభివృద్ధికి బహిరంగ చర్చకు సబితమ్మ సిద్ధమా.. మేము సిద్ధం**
- **కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను నమ్మించి మోసం చేసింది సబితమ్మ కాదా ?**
- **బీసీలను ఎస్టీలను సబితా ఇంద్రారెడ్డి అవమానించడం సరికాదు**



**విశ్వంభర, మహేశ్వరం** : సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిపై నమ్మకం ఉంటే రాజీనామా చేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, మహేశ్వరం కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు లాజర్ ఆవుల యాదయ్య అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మహేశ్వరం కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో సబితా ఇంద్రారెడ్డి కావాలని స్వార్ధ రాజకీయాలు చేస్తూ తన పార్టీ నాయకులను రెచ్చగొడుతూ.. వృద్ధ ఆశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీని విమర్శిండాన్ని ఖండిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకపోతే మరొకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలను జోలికి వస్తే బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల తులం బంగారం ఇవ్వలేదని ఇవ్వాలని ప్రజలను రెచ్చగొడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావించడం విడ్డురంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందో చర్చకు రావాలని సవాలు విసిరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు 3 ఎకరాల భూమి, దళిత బంధు, కుల సంఘాలకు భవన నిర్మాణం ఇలా ఎన్నో హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన మీరు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడే అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు మతిస్థిమితం పోయి ప్రవర్తిస్తున్నారని వారి ప్రజలే తరిమి తరిమి కొడతారని అన్నారు. 16 నెలలో కాంగ్రెస్ పార్టీ వందల కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగిందని మహేశ్వరం అభివృద్ధిపై ఎప్పుడూ ఎక్కడైనా చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని, లేదా సబితా ఇంద్రా రెడ్డి చేసిన అభివృద్ధికి మేము చర్చకు ఎక్కడైనా వస్తామని ప్రశ్నించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకపోతే తస్మా జాగ్రత్త ఖబర్దార్ అని సవాల్ విసిరారు. సబితా ఇంద్రా రెడ్డి తాను చేసిన అభివృద్ధిపై నమ్మకం ఉంటే వెంటనే రాజీనామా చేసి గెలవాలని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తెలవకపోయినా మహేశ్వరం ఇంచార్జ్ కె ఎల్ ఆర్ పట్టుదల కృషితో నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బంగర గల్ల లాజర్ నందిగామ నరసింహ, కాకి ఈశ్వర్చ ఆవుల యాదయ్య, రాజు, ఆల్లె కుమార్, గద్దగూటి హరికృష్ణ, నడికుడా శివ, గద్ద గూటి జంగయ్య, పోరండ్ల పాండు, ఏపూల శ్రీశైలం, డైరెక్టర్ జావిద్, భిక్షపతి, చేపంగి ప్రవీణ్, మంత్రి బాలరాజ్, తొంట నరసింహ, ఎర్ర చంద్రమోహన్, సుభాష్, ఆకాష్, శీను, ఇంద్ర కట్టి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీలు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**విశ్వంభర, మెట్‌పల్లి :** మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మెట్ పల్లికి చెందిన గంధం సంజనకు మంజూరైన 1,00,000/- ఒక లక్ష రూపాయల విలువగల ఎల్ఓసి, మెట్ పల్లి కి చెందిన కూన నర్సమ్మకి మంజూరైన 1,10,000/- ఒక లక్ష పదివేల రూపాయల విలువగల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

## రణవేని సత్యనారాయణను పరామర్శించిన మాజీ మంత్రి



**విశ్వంభర, మెట్‌పల్లి :** గత నెలలో ప్రమాదవశాత్తు గాయపడ్డ మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత భర్త మెట్‌పల్లి బీఆర్ఎస్ నాయకుడు రణవేణి సత్యనారాయణ కాలుకు గాయం కావడంతో శుక్రవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ నివాసంలో రణవేణి సత్యనారాయణను కలిసి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ పరామర్శలో బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఓరుగంటి రమణ రావు, లు మెట్ పల్లి 4వ వార్డు కౌన్సిలర్ అంగడి పురుషోత్తంతో పాటు తదితరులు ఉన్నారు.

## నిరక్షరాస్యులను గుర్తించాలి ఎంఈఓ వెంకటేశం



**విశ్వంభర, పెద్ద శంకరంపేట :** మహిళల్లోని నిరక్షరాస్యులను గుర్తించాలని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. ఉల్లాస్ కార్యక్రమం పై ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలను అక్షరాస్యులుగా విద్యావంతులుగా చేయడమే లక్ష్యంగా ఉల్లాస కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని వారిని గుర్తించి వారితో ఓపెన్ విద్యా విధానం ద్వారా చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చదువు రాని వారికి అక్షర జ్ఞానం కల్పించేలా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లోని మహిళల్లో నిరక్షరాశులను చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించాలని వీఏఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపాల్, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగిసిన వేసవి శిబిరాలు ధ్రువపత్రాలు అందజేత



**విశ్వంభర, పెద్దశంకరంపేట :** పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరాలు శనివారంతో ముగిశాయి. చిత్రలేఖనం, కుట్లు అల్లికలు, నృత్యం, యోగ అంశాలపై నిర్వహించిన తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు ద్రుపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఆర్ట్ టీచర్ వెంకట్, ఏంఐఎస్ కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి




**విశ్వంభర, సిద్దిపేట :** మున్నూరు కాపుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకుడు పాల సాయిరాంతో కలిసి మాట్లాడారు. త్వరలో కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో పోలింగ్ బూత్ ఏర్పాటుచేసి ఎన్నికలు చేపడుతామన్నారు. గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఇందులో ఓటు హక్కు కల్పించామని తెలిపారు. ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లం ఎల్లం, పట్టణ అధ్యక్షుడు ఆకుల బాలయ్య, కోశాధికారి రాజయ్య, కాసర్ల మురళీ, కోశెట్టి పాండు పటేల్ పాల్గొన్నారు

## డీఆర్ఆర్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

### ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ అరుణ్




**విశ్వంభర, నర్సంపేట :** డీఆర్ఆర్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సేవలు మరువలేనివి అని ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ గుడా అరుణ్ అన్నారు. శనివారం దాసరి సాంబ రెడ్డి బిఏ స్మారకార్థం దాసరి రాజిరెడ్డి డీఆర్ఆర్ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ దాసరపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నర్సంపేట మండల ఎంపీడీవో శ్రీనివాస్, నర్సంపేట రూరల్ ఎస్ఐ గూడా అరుణ్, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం, దాసరి సాంబ రెడ్డి బిఏ, తృతీయ వర్ధంతి సందర్భంగా నర్సంపేట జిల్లా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం చలివేంద్ర ఏర్పాట్లు పేదవారికి దుప్పట్ల పంపిణీ, రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్నారని వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మేకల రాజేందర్ యాదవ్, గోపు వేణు, కొక్కరకొండ శ్రీకాంత్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, గాదం అన్వేష్ యాదవ్, అమ్మ హరీష్, పోతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఫంక్షన్ హాల్ అభివృద్ధికి సహకారం



**విశ్వంభర, సిద్దిపేట :** సభ్యులందరినీ కలుపుకొని కృష్ణయాదవ ఫంక్షన్ హాల్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని సంఘం అధ్యక్షుడు రాములు, నాయకులు ఐలయ్య యాదవ్, శ్రీహరి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో బైతి రాములు అధ్యక్షుడిగా గెలుపొందారు. నూతనంగా గెలుపొందిన అధ్యక్షులు, డైరెక్టర్లను సభ్యులు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక నాయకులు ఫంక్షన్ హాల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి ఫంక్షన్ హాల్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేటలో ఏర్పాటు చేశామన్నారు. ఫంక్షన్ హాల్ సంఘం సభ్యులకు మాత్రమే కాకుండా అందరికీ ఉపయోగపడుతుందని చెప్పారు. రానున్న కాలంలో కమిటీ సభ్యుల సహకారంతో ఫంక్షన్ హాల్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 1150మందికి గాను ఎన్నికల్లో 950మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారని.. పాల్గొన్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.